# ముమ్మరంగా వాహనాల తనిఖీ

## ఫ్లయింగ్ స్క్వాడ్ ధనంజయ



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**అల్లాదుర్గం, నవంబరు 11, ప్రభాతవార్త:** అందోల్ నియోజకవర్గంలోని 4 మండలాల్లో (అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడ్, వట్‌పల్లి) వాహనాల తనిఖీ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ ధనుంజయ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఇన్స్‌పెక్షన్ బంగ్లా సమీపంలో వాహనాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ధనుంజయ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమంగా మద్యం, సరైన పత్రాలు లేకుండా 50వేలకు మించి నగదు తరలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అక్రమార్కులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని ధనుంజయ హెచ్చరించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# బంగారు పథకం సాధించిన పల్లవి



బంగారు పథకం సాధించిన పల్లవి

మెదక్ అర్బన్, నవంబర్11 ప్రభాతవార్త: భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ రాష్ట్రం ఇటీవల నిర్వహించిన కాలమును వృధా చేసిన జీవితం వృధా చేసినట్లే అను అంశంపై పాఠశాల స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, అందులో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదవుతున్న పి. పల్లవి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని సాధించింది. ఈ అమ్మాయి తల్లిదండ్రులు నర్సింలు, నిర్మల మెదక్ మండలం పిల్లికొట్టాల గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబం. బంగారు పథకం ఈ నెల 21వ తేదీన ప్రశాంతి నిలయం పుట్టపర్తిలో జరుగు ఉత్సవంలో ప్రధాన చేయ బడుతుందని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు శిరిగ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్‌ను, పల్లవిని వారు అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

# ఎన్నికలు ప్రశాంతంగా జరపాలి

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, నవంబర్11 ప్రభాతవార్త :**

సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళిలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలు సీసీ టీవీ కెమెరాల నిఘా పర్యవేక్షణలో జరపాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో వెబ్ కాస్టింగ్, సీసీ టీవీ కెమెరాల ప్రతినిధులతో మాట్లాడారు. సీసీ టీవీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటింగ్ రికార్డు చేయాలని అధికారులను ఆదేశించారు. వెబ్ కేటగిరీలు విభజన, సమస్యాత్మకంగా ఉన్న పోలిగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎన్‌సీసీ వాలంటీర్స్‌ని ఓటింగ్ ప్రక్రియలో వినియోగించుకోవాలని, వారికి ఒక రోజు ట్రైనింగ్ ఇవ్వాలని, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూంలలో పకడ్బందీగా నిఘా పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, డీపీవో సాయిబాబా, ఈడీఎం సందీప్, డీఎస్‌వో రాజిరెడ్డి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త :**

బిజెపి కార్యకర్తలపై ఎలాంటి కేసులు లేకున్న పోలీసులు అనవసరంగా బైండోవర్లు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో అయన శనివారం విలేకరులతో మాట్లాడారు. బిజెపి కార్యకర్తలను, నాయకులను బైండోవర్లు చేయడం మానుకోవాలన్నారు. సిద్దిపేటలో అభివృద్ధి పేరిట అంతా అవినీతే జరుగుతుందని అరోపించారు. సిద్దిపేట అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయాల నిధులు విడుదల చేసిందన్నారు. దళితబంధు, బిసి బంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇతర పథకాలన్నీ బిఅర్ఎస్ బంధువులకే ఇచ్చారు తప్ప నిజమైన అర్హులకు ఇవ్వలేదన్నారు. సిద్దిపేటను 33 యేండ్లుగా పరిపాలిస్తున్న నాయకులు ఒక్కటైనా పరిశ్రమను తీసుకవచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారని ప్రశ్నించారు. కేంద్ర నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతుంటే రాష్ట్రంలో తామే అభివృద్ధి చేస్తున్నామని బిఅర్ఎస్ నాయకులు చెప్పుకుంటున్నారని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, గోనె మార్కండేయులు, నర్సింహ్మరెడ్డి, తొడుపునూరి వెంకటేశం, బాసంగారి వెంకటేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టును పరిశీలించిన అదనపు డిజిపి



హుసెల్లి చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎన్నికల పోలీసు అబ్జార్వర్ దయాల్ గంగ్వార్

**న్యాల్‌కల్, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్ర సరిహద్దులోని జహీరాబాద్-బీదర్ రోడ్డులోని మండలంలోని హుసెల్లి గ్రామ శివారులో పోలీసులు ఎన్నికలను పురష్కరించుకుని ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శనివారం అదనపు డిజిపి. ఎన్నికల పోలసు అబ్జార్వర్ దయాల్ గంగ్వార్ పరిశీలించారు. అటుగా వచ్చే వాహనాలను తనిఖీ చేస్తున్న తీరుపు ప్రత్యక్షంగా పరిశీలించారు. వాహనాల తనిఖీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అటుగా వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు.

# ప్రలోభాలు వద్దు.. ఓటేయడమే ముద్దు

## -జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్

**సంగారెడ్డి టౌన్, నవంబరు 11, ప్రభాతవార్త:** ఈ నెల 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఒకరు తన ఓటును సద్వినియోగం చేసుకోవాలని, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటను ధైర్యంగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి సూచించారు. శనివారం గీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి పాల్గొని మాట్లాడుతూ పోలింగ్ ముందు రోజు, ఎన్నికల రోజున పోలీసులు చేయాల్సిన విధుల గురించి జిల్లా పోలీసు అధికారులకు వివరించారు. ఎన్నికల ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు చేయాల్సిన, చేయకుడని పనులపై వివరించారు. ఎన్నికల ప్రక్రీయ పట్ల సమాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో పోలీసులు బాధ్యత ఎంతగానో ఉందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు, సిబ్బందికి అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌లో వాహనాలను ఎస్పి పరిశీలించారు. అదనపు ఎస్పి పి అశోక్, పటాన్‌చెరు డిఎస్పి పురుషోత్తం, డిటిసి డిఎస్పి రవీందర్‌రెడ్డి, యస్‌బి ఇన్స్‌పెక్టర్ శివలింగం, విజయ్‌కృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్పి రూపేష్

# తమ భూములను అధికార పార్టీ నాయకులు లాక్కున్నారని గ్రామస్థుల ఆందోళన

## పెట్రోల్ పోసుకుని రైతు ఆత్మహత్యాయత్నం

**శివ్వంపేట, నవంబర్11 ప్రభాతవార్త:**

శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలో శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామస్థులు ఆందోళన, రాస్తారోకో నిర్వ హించి వంటావార్పు చేసుకొని రోడ్డుపైనే భోజనాలు చేసి ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న శివ్వంపేట ఎస్ఐ రవికాంత్‌రావు ఆధ్వర్యంలో అక్కడ బందోబస్తు నిర్వహించరు. తమ భూ ములను అధికార పార్టీ నాయకులు అక్రమంగా లాక్కున్నారని తీవ్రంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇదే కాకుండా అధికార పార్టీ నాయకులు తమ భూములను అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో ఓ రైతు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసుకోవడం జరిగింది. సర్వే నెంబర్ 47 నుండి 87 వరకు లలో ఉన్న 500 ఎకరాల్లో ఉన్న ఇనాం భూమిని వంద మంది రైతులు అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారు. కాగా అధికార పార్టీకి చెందిన నాయకులు తమ భూములను తమ పేర్లపైన పట్టాలు చేసుకొని తమ పొట్టలు కొడుతున్నారని, ప్రస్తుతం తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఆందోళను నిరంతరంగా కొనసాగిస్తునే ఉంటామని, తమ ప్రాణాలు పోయిన భూములను వదులు కోలేమని స్పష్టం చేశారు. విషయం తెలుసుకున్న శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ సికింద్లాపూర్ గ్రామానికి వెళ్లి ఆం దోళన చేస్తున్న గ్రామస్థులను సముదాయించి ఆందోళన చేయవద్దని, నష్టపోయిన వారందరికీ పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



రోడ్డుపై వటావార్పుతో భోజనం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# స్థూపం అడుగున ఉన్న అమరుల భూమి కొనుగోలులో తమకెలాంటి సంబంధం లేదు

## బిల్డర్‌తో పాటు అతని సన్నిహితబంధువు వెల్లడి



సిపిఐ మావోయిస్టు నక్సల్స్ దృశ్యం (ఫైల్)

**హుస్నాబాద్, నవంబరు11, ప్రభాతవార్త :**

గత రెండు రోజులుగా సిపిఐ మావోయిస్టుల లేఖలతో ఖంగుతిన్న రియల్‌వ్యాపారులు వారితో పాటు భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు సైతం డైలమాలో పడ్డారు. ఈ విషయంపై శనివారం హుస్నాబాద్‌కు చెందిన బిల్డర్ మర్యాల తిరుమల్‌రెడ్డితో పాటు అతని సన్నిహితబంధువు అయిన అయిలేని శ్రీనివాసరెడ్డిలు స్పందించి ఇట్టి స్థూపం అడుగుభాగంలో కల అమరవీరుల కుటుంబాలకు చెందిన భూముల విషయంలో తమకు ఎలాంటి సంబంధం లేదని ఆ స్థలంలో తాము ఎలాంటి భూములను కొనుగోలు చేయ లేదని వారు స్పష్టం చేశారు. తాను కొనుగోలు చేసినట్లుగా ఈ ప్రాంతానికి చెందిన ఒక ఉద్యోగి మార్గం రవిందర్ తన పేరును చెప్పడంలో ఎలాంటి వాస్తవం లేదని అసలు తాను తన అవసరాల నిమిత్తం స్థలం కొనుగోలు చేసింది వాస్తవేమనని కానీ అమరవీరులకు సంబంధించిన భూమిని కాదని వారు స్పష్టం చేశారు. ఈ అమరుల భూముల విషయంలో తమను బదునాం చేసేందుకు మాత్రమే ఒక కుట్ర జరిగినట్లు భావిస్తున్నట్లు వారు ఆవేదన చెందారు. దీంతో నక్సల్స్‌ను సైతం తప్పుదారి పట్టించే విధంగా మారిందని దీన్ని నక్సల్స్ తమ ఆవేదనను అర్థం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

### స్థూపం భూముల విషయంలో రియల్టర్లతో కొనుగోలుదారుల సమావేశం

### రెండు కోట్ల రూపయాలను వాపస్ ఇచ్చేందుకు రియల్టర్ల అంగీకారంతో ఒప్పందం

హుస్నాబాద్ పట్టణంలోని ఆసియాఖండంలోనే అతిపెద్దదైన అమరవీరుల స్థూపం భూముల విషయం మావోయిస్టుల దృష్టికి వెళ్ళి హెచ్చరికలు చేసిన నేపథ్యంలో హుస్నాబాద్ రియల్టర్లతో కలిసి కొనుగోలు చేసిన భూముల విషయంపై పట్టణంలోని నీల శేఖర్ అనే వ్యక్తికి చెందిన లక్ష్మి ఫర్టిలైజర్ దుకాణంలో సమావేశమై ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఈ విషయంలో రియల్టర్లు కొనుగోలు దారులకు వారి డబ్బులను తిరిగి వాపస్ ఇచ్చేలా ఒప్పంద పత్రం రాసిచ్చినట్లు కొంతమంది రియల్టర్లు అందిచిన సమాచారం మేరకు తెలిసింది.

# యువత నీ ఓటు ఎటు?



## గెలుపోటములపై చూపనున్న ప్రభావం మచ్చిక చేసుకునే దిశగా పావులు

**చిన్నశంకరంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త:**

ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేసేది యువతే. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వారికే విజయం. ఈ సమాకాలీన రాజకీయాల్లో యువతకు, మధ్య వయసువారికి, వయో వృద్దులకు మధ్య ఉండే అవగాహన, రాజకీయ పరిణామాలపై యువత విశ్లేషణ బిన్నంగా ఉంటుంది. ఓటు హక్కును వినియోగించుకోవడంలో వారి ప్రభావం, ప్రశ్నించే తత్వం, సమాకాలీన పరిస్థితులను అర్థం చేసుకోనే యువత ఓటు ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకంగా ఉంటుంది. మెదక్ నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా యువత పాత్ర కీలకం. మెదక్ నియోజకవర్గంలో అభ్యర్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఈ యవతే. నిర్ణేతలుగా యువత మారుతుండటం సరికొత్త పరిణామం. దీంతో అన్ని పార్టీలకు చెందిన నాయకుల దృష్టంతా యువతపైనే ప్రధానంగా కేంద్రీకృతమై ఉంటుంది. వీరిని ఆకట్టుకునే వ్యూహాలను బట్టి వారి గెలుపోటములు నిర్ణయమవుతాయి. మెతుకు సీమలో యువ ఓటర్ల చూపు ఎటు వైపు ఉంటుందనే విషయంలో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. సిట్టింగ్ ఎమ్మెల్యేతో పాటు, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు యువ ఓటర్లను ఆకట్టుకునే దిశగా తమ ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఉద్యమ సమయం నుంచి 2018 ఎన్నికల వరకు యువత గులాబీ పక్షాన నిలిచింది. ఉద్యోగ కల్పన ఆశించిన స్థాయిలో లేక పోవడంతో యువత పాలకులపై గుర్రుగా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. అన్ని పార్టీలు యువతకు చేరువ కావడానికి కసరత్తు చేస్తున్నాయి.

### మెతుకు సీమ యువత చూపు ఎటువైపో

అన్ని పార్టీలలో యువ ఓటర్లదే కీలక పాత్ర, ఎన్నికల ప్రచారంలో రాజకీయ నాయకుల వెంట ఎక్కువగా యువతే కనపడుతున్నారు. ఈ సారీ యువ ఓటర్ల సంఖ్య కూడ పెరగడంతో రాజకీయ నాయకుల ప్రాధాన్యత విరికి పెరిగింది. ఆరు నెలల ముందు వరకు మెదక్‌లో ఈ సారీ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ఎదురు లేదనుకున్నారు. కానీ అనూహ్యంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరవు తనయుడు రోహిత్ రావు రాజకీయ రంగ ప్రవేశంతో మెదక్ రాజకీయ ముఖ చిత్రం మారిపోయింది. నియోజకవర్గంలో నువ్వా-నేనా అన్నట్లు రాజకీయం సాగుతుంది. ఒక రకంగా చెప్పాలంటే యువకుడైన రోహిత్ వైపే మొదటగా యువత మొగ్గు చూపింది. గ్రామాలలో సమస్యలను తీరుస్తుండటంతో యువత ఎక్కువగా రోహిత్‌కు ఆదరణ చూపించారు. రాజకీయ రంగ ప్రవేశం చేయక ముందు నుంచే మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి యువతను ఆకర్షించారు. మెదక్ నియోజకవర్గంలో అనేక గ్రామాలలో బోర్లు, తల్లితండ్రులు లేని వారికి ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఆర్థిక సహాయాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందారు. తనతో పాటు ఆయన సతిమణి శివాని కూడ భర్త గెలుపుకోసం శాయ శక్తుల కష్టడుతుంది. ఇటు బిజెపి అభ్యర్థి పంజా విజయ్ అమెరికాలో లక్షల జీతం వచ్చే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి తాను పుట్టిన ఊరికి ఎదైనా చేయాలనే ఉద్దేశంతో ఇండియాకు వచ్చి రాజకీయాల్లో రాణించారు. 2019లో బిఆర్ఎస్ పార్టీ తరుపున నిజాంపేట జడ్పీటీసీగా పోటీ చేసి గెలుపొందారు. వర్గ విభేదాలతో పార్టీ నుండి బయటకు వచ్చి బిజెపిలో చేరారు. బీసిలకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో కొత్త అభ్యర్థి పంజా విజయ్‌కు మెదక్ నియోజకవర్గ అభ్యర్థిగా బిజెపి అధిష్టానం అవకాశం ఇచ్చింది. పంజా విజయ్ రాజకీయ ప్రవేశ అనంతరం ఆర్థిక సహాయంతో పాటు నిరుపేదలకు వైద్యం, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇకసిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సైతం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ, కేసీఆర్ వెంట నడుస్తూ, తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా రాజీనామా కూడ చేశారు. ఈ సారి గెలిస్తే మంత్రి పదవి వరించే అవకాశం ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మొదట్లో పద్మారెడ్డిపై ప్రజల్లో కొంత వ్యతిరేకత కనిపించిన ప్రచారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ వ్యతిరేకతను తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నంలో కొంత విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి నాయకులు వచ్చి చేరారు. త్రి ముఖ పోటీలో బిజెపి ప్రచారంలో కాస్త వెనుకపడుగా, కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు నువ్వా-నేనా అనే స్థాయిలో పోటి పడుతున్నాయి.

తాజా ఎలక్టోరల్ రోల్ డేటా ప్రకారం చిన్నశంకరంపేట మండల మొత్తం ఓటర్ల సంఖ్య 30వేల 205 కాగా కొత్తగా చేరిన యువ ఓటర్లు 3వేల పై చిలుకు కాగా మండలం మొత్తం దాదాపుగా 10వేల మంది యువ ఓటర్లు ఉంటారు. మొత్తానికి మెతుకు జిల్లాలో యువ ఓటర్లు వచ్చే ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. వారు ఎవరికి చేయూతనిచ్చి విజయాన్ని అందిస్తారో అనేది డిసెంబర్ 3వ తేది వరకు వేచి చూడాల్సిందే. యువత ఓట్లే ఈ ఎన్నికల్లో కీలకం కానున్నాయి.

# బిజెపి శ్రేణుల్లో అసంతృప్తి సెగలు

**పటాన్‌చెరు, నవంబర్ 11, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బిజెపి పార్టీలో అసంతృప్తి సెగలు నెలకొన్నాయి. బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక విషయంతో పాటు ఆ అభ్యర్థి పార్టీ నేతలపై ప్రవర్తిస్తున్న తీరుపై అధిష్టానానికి ఫిర్యాదు చేసిన బిజెపి శ్రేణులు, పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓబిసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడారు. పటాన్‌చెరు బిజెపి పార్టీ అభ్యర్థి, నందీశ్వర్‌గౌడ్ బిజెపి మండల అధ్యక్షులతో, నాయకులతో ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడిన విడియో ఆధారాలతో సహా పార్టీ అధిష్టాన నేతలకు పంపిణ ఇప్పిటికి చర్యలు లేకపోవడం బాదకలిగించిందన్నారు. రెండు రోజుల్లో బిజెపి అధిష్టానం స్పందించకుంటే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అల్టిమేటం జారీ చేసి, రెండు రోజుల్లో భవిష్యత్ కార్యాచరణకు సిద్ధమని, బిజెపి పార్టీకి రాజీనామ సైతం చేస్తామని హెచ్చరించారు. బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ ఎవరిని కలుపుకుపోకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, పటాన్‌చెరు బిజెపి అభ్యర్థిని ఖరారు చేసే సమయంలో నియోజకవర్గంలోని బిజెపి నేతలను సంప్రదించకుండా అధిష్టానం తీసుకొన్న నిర్ణయం తమను కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపపటికైన దినిపై అధిష్టానం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

**పటాన్‌చెరు, నవంబర్ 11, ప్రభాతవార్త:** జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా, మామిడిపల్లి, లక్దారం గ్రామాలలోని ఉన్నత పాఠశాలలో గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం శనివారం నోట్‌బుక్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, షార్పనర్లు, స్కేళ్లను పంపిణి చేసింది. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్ వర్మ, ఎస్టేట్ అధికారి డీవీప మోహన్ నేతృత్వంలో, ఐటీసీ భద్రాచలం పేపర్ బోర్డ్స్ సౌజన్యంతో, 2013 నుంచి ఆయా పాఠశాలలో గీతం నోట్‌బుక్స్ పంపిణి చేస్తున్న విషయం విదితమే. వినియోగించిన కాగితం పునర్ వినియోగం, ప్రాముఖ్యత, విలువైన సహజ వనరుల సంరక్షణ, వ్యర్థాల పునరుత్పత్తి వంటి అంశాలను గీతం రెసిడెంట్ డైరెక్టర్ వివరించారు. క్లాస్మేట్ నోట్‌బుక్స్, స్టేషనరి సామాగ్రిని తమ చిట్టి చేతుల్లో పట్టుకొని ఆయా పాఠశాలల విద్యార్థులు ఫోటలకు ఫోజులివ్వడంతో పాటు కొత్తవాటిని ఉత్సాహంతో పలకరించడం కనిపించింది. గీతంలోని ఈ-క్లబ్ జాతీయ సేవా కార్యక్రమం (ఎన్ఎస్ఎస్) వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్(వీడీసీ)లు సంయుక్తంగా నిర్వహించిన ఈ పుస్తక వితరణ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్ర కుమార్, స్టూడెంట్ లెఫ్ట్ డిప్యూటీ డైరెక్టర్ జియో సిరిల్, ఈఈసీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.నరేష్ కుమార్, వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధులు టీనూ నందకిషోర్, పార్థసారధి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టేషనరి పంపిణీ చేస్తున్న సభ్యులు



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

# మండలంలో వాహనాల తనిఖీ ముమ్మరం

**ఝరాసంగం, నవంబరు 11, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ అమలు నేపధ్యంలో జహీరాబాద్ పోలీసులు, ఎన్నికల అధికారులు మండలంలోని ఆయా గ్రామాల్లో వాహనాల తనిఖీ ముమ్మరంగా కొనసాగుతోంది. శనివారం మండల పరిధిలోని నిమ్జ్ ప్రాంతాలైన బర్దీపూర్, చీలేపల్లి, ఎల్గోయి తదితర కూడళ్ల వద్ద వాహనాలను తనిఖీ చేశారు. కర్ణాటక నుంచి వచ్చే వాహనాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృంధం అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యాలను పోలీసులు వీడియో రికార్డు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఎన్నికల నియమనిబంధనలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని సూచించారు. అక్రమంగా మధ్యం తరలింపు, సరైన పత్రాలు లేకుండా 50వేల రూపాయలకు మించి తరలిస్తే చర్యలు తప్పవని మహమ్మద్ గౌస్ సూచించారు. కార్యక్రమంలో అధికారులు నవీన్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీసులు పాల్గొన్నారు.

# కేతకి ఆలయంలో ఎన్నికల అబ్జర్వర్



కేతకి ఆలయంలో పూజలు చేస్తున్న జిల్లా ఎన్నికల అబ్జార్వర్

**ఝరాసంగం, నవంబరు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం జిల్లా పోలీసు ఎన్నికల అబ్జర్వర్‌లు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న అధికారులను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో జంగములు వేద మంత్రాలు వల్లిస్తుండగా అధికారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు డిజిపి దయాల్ గంగ్వాల్, డిఎస్పి రఘు, ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు బసయ్య స్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలి

## సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతరెడ్డి



మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ శ్వేత

**హుస్నాబాద్, నవంబరు11, ప్రభాతవార్త**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీసులు, కేంద్ర బలగాలు కృషి చేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతరెడ్డి అన్నారు. శనివారం రోజున పట్టణ కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ రాష్ట్రాలతో పాటు బార్డర్ నుండి వచ్చి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలను అభినందించారు. బలగాలు పోలీసులతో కలసి పనిచేసుకోవాలని ఎన్నికల సమయాన విధుల్లో చేయాల్సిన చేయకూడని పని వారికి వివరించారు. ఎన్నికల ప్రక్రియపై సామాన్యులలో ఉన్న అపోహలను మనమే తీసివేయాలని ప్రతీ ఒక్కరు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ధైర్యాన్ని నింపాలన్నారు. సరిహద్దు జిల్లాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతీ చోట పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విధుల్లో ఎన్నికల నియమావళికి విరుద్దంగా పని చేయవద్దన్నారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్, సిఐ ఎర్రల కిరణ్, స్పెషల్ బ్రాంచ్ సిఐ లేతాకుల రఘుపతిరెడ్డి, ఎలక్షన్ సెల్ ఇన్స్‌పెక్టర్ బిక్షపతి, ఎస్ఐలు తోట మహేష్, తాండ్ర వివేక్, చదువుల తిరుపతితో పాటు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

# క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయండి

## ఎన్నికల పోలీస్ పరిశీలకులు సోనమ్ టెన్నింగ్ బూటియా

**హుస్నాబాద్, నవంబరు11, ప్రభాతవార్త** జిల్లాలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్నింగ్ బూటియా అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈవిఎం స్ట్రాంగ్ రూంలతో పాటు పరిసరప్రాంతాలను పరిశీలించారు. స్ట్రాంగ్‌రూంల ఏర్పాటు ఏర్పాటు చేసిన సిసి కెమేరాల పనితీరు విధులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించి మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయాలని, చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ 24గంటలు విధులు నిర్వహించాల న్నారు. ప్రతీ వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని రాత్రి తనిఖీలలో టార్చ్‌లైట్ తప్పకుండా వాడాలన్నారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాలలో ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే 8712667309 నంబర్‌కు సమా చారం అందించవచ్చున్నారు. హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీ ష్, సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐలు తోట మహేష్, వివక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



స్ట్రాంగ్‌రూం ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

## నగరంలో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్ ఏర్పాటు చేయాలి

**దక్షిణభారత అడ్వకేట్స్ జేపీసీ అధ్యక్షుడు సుధానాగేందర్ డిమాండ్**

చిక్కడపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త: హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఏర్పాటు చేయాలని దక్షిణభారత అడ్వకేట్స్ జేపీసీ అధ్యక్షుడు సుధానాగేందర్ డిమాండ్‌చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడారు. దక్షిణభారతదేశంలో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలని, గతంలో పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ, లా కమిషన్‌లు ప్రతిపాదించాయని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్ ఏర్పాటు చేస్తేనే దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందని, ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ముఖ్య మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై వెంటనే ఒత్తిడి తేవాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు. ఈ బెంచ్ ఏర్పాటు చేయడం వల్ల ఉపయోగాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రధానమంత్రినరేంద్రమోదీ నగరానికి వచ్చిన ప్రతీసారి ఇదే అంశంపై ప్రతిపాదించామని బిజెపి ఎంపి అరవింద్‌తో కలిసి కూడా ప్రస్తావించడం జరిగిందన్నారు. చిన్న కేసులకు సంబంధించి ఢిల్లీ వెళ్లాలల్సి వస్తోందని, ఫలితంగా అనేక సమస్యలు వస్తున్నామని, దక్షిణాధి రాష్ట్రాల సీఎంలు, ఎంపీలు కేంద్రంపై వత్తిడి తెచ్చి సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్‌ను సాధించుకోవాలని కోరారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ

**ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య**

చిక్కడపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త: ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపారు. అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ గిడియోన్ బాబు నేతృత్వంలో ప్రతినిధి బృందం శనివారం చిక్కడపల్లి పోలీసుస్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించిన సీతయ్యను ఘనంగా సత్కరించి అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు ఎంతో అవసరమన్నారు. ఈ నెలలో జరగబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రజలు ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు కూడా తాము తీసుకునే చర్యలకు సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ నాగరాజు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీకమాస పవిత్రోత్సవాలు

చిక్కడపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీకమాస పవిత్రోత్సవాలను 14వ తేదీ నుంచి డిసెంబరు 12వ తేదీ వరకు నిర్వహించబోతున్నట్లు ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ బాసాని పద్మాసూర్యప్రకాశ్, ఈవో మాచర్ల దేవనాథం వివరించారు. 20న, 27, డిసెంబరు 4న సాయంత్రం ప్రదోషకాల పూజ, 24న కృష్ణతులసి కళ్యాణం, 25న శనితి లతైలాభిషేకాలు, 26న జ్వాలాతోరణం-సహస్ర దీపాలంకరణం, 30న ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని ఉదయం 10 గంటలకు రుద్రహోమం, డిసెంబరు 11న సాయంత్రం శివకళ్యాణం మహోత్సవం ఉంటుందన్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకు మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకాలు, ఉదయం 9 గంటలకు ఏకవార రుద్రాభిషేకాలు, సాయంత్రం ఆకాశ దీపోత్సవం ఉంటుందన్నారు. సమయానుకూలంగా లక్షబిల్వార్చన, సహస్రలింగార్చన, సహస్రదీపాలంకరణ, అన్నాభిషేకం ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ధర్మకర్తలు మురికి గణేష్, డాక్టర్ టి.రామకృష్ణ, ముఖ్య అర్చకులు బుగ్గలక్ష్మీపతిశర్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హాస్టల్ విద్యార్థులు దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకోవాలి



**గిరిజన హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు టపాస్‌లను అందజేస్తున్న జంపనప్రతాప్ తదితరులు**

కంటోన్మెంట్, నవంబర్ 11 ప్రభాతవార్త: తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకోవాలన్న ఉద్యేశంతో పేద విద్యార్థులకు టపాస్‌లను అందజేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని ప్రభుత్వ గిరిజ హాస్టల్‌లో చదువుతున్న 155 మంది విద్యార్థులకు దీపావళి పండగను పురస్కరించుకొని జైన్ సమాధికి చెందిన గౌతమ్ జైన్, తవీష్, అదిధేవ్‌ల సహకారంతో శనివారం గిరిజన హాస్టల్ విద్యార్థులకు టపాస్‌లను, మిటాయిలను అందజేశారు. సమాజంలో అందరు ససంతోషంగా ఉండాలన్న ఉద్యేశంతో తమకు టపాసస్‌లను అందజేయడం అభినందనీయమని హాస్టల్ విద్యార్థులకు వారికి కృతజతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో హాసస్టల్ వార్డెన్ నీలీమా, ఎస్థానికనాయకులు ముఖేశ్, పవన్, జాన స్న్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజహితానికి కవులు, రచయిత్రులు పాత్ర ఎంతో ఉంది

**వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్**



**కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్, డాక్టర్ వీడీ.రాజగోపాల్**

చిక్కడపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త: సమాజహితానికి కవులు, రచయిత్రులు తమ రచనల ద్వారా తోడ్పాటును అందిస్తున్నారని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శనివారం రాత్రి మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ, మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవాల సందర్భంగా 'కవిసమ్మేళనం-సినీ గీతమాలిక-భవానీ-చింతామణి నాటకం' ప్రదర్శన కార్యక్రమం నిర్వాహక సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వీడీ.రాజగోపాల్, అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వివిఎస్.రావు, డిఎల్.నాగరాజు ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ సందర్భంగా వైద్య, విద్య, సేవా, సాహితీ, నాటక, పాత్రికేయ, సంగీత రంగంలో విశేషంగా కృషి చేసిన వారిని సత్కరించే కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగాహాజరైన ఆచార్య ఇనాక్ పురస్కారాలను అందించి గౌరవించారు. వైద్యరంగం నుంచి డాక్టర్ ఎన్.వెంకటరమణకు 'వైద్యవిరాట్', డాక్టర్ పివి.పార్థసారథికి 'వాల్మీకి సేవారత్న', పాత్రికేయ రంగం నుంచి నాగగౌని పురుషోత్తమ్‌కు 'పాత్రికేయ సౌరభ', మహ్మద్ రఫికి 'పాత్రికేయ రత్న', ఎం.శ్రీనివాస్‌కు 'పాత్రికేయ మిత్ర' బిరుదులను అందుకున్నారు. సేవారంగం నుంచి త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావివిఎస్.జనార్ధనమూర్తికి 'కళా సేవాదురంధర', సాహితీరంగం నుంచి నాళేశ్వరం శంకరంకు 'కవి పారిజాతం' గజల్ క్వీన్ రాజావాసిరెడ్డి మల్లీశ్వరి,నాటకరంగం నుంచి పుచ్చా సాంబశివారెడ్డి, రత్నశ్రీ, సంగీతరంగం నుంచి డాక్టర్ టి.శరత్‌చంద్ర, రవీంద్రబాబులను కూడా సత్కరించారు.

## 25న సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలి

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



**మంత్రి తలసాని సమావేశానికి హాజరైన లాస్య**

కంటోన్మెంట్, నవంబర్ 11 ప్రభా తవార్త: ఈ నెల 25న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టనున్న సిఎం కేసిఆర్ బహిరంగ సభను ఈ నెల 20న కంటోన్మెంట్‌లో మంత్రి కేటిఆర్ రోడ్‌షోలను విజవంతం చేసేందుకు కార్యకర్తలు, గులాబి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావా లని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్, డిప్యూటీ స్వీకర్ పద్మారావు గౌడ్‌లు సూచించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి కంటోన్మెంట్ బిఆర్‌ఎస్ అభ్యర్ధి లాస్య నందిత, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, బిఆర్‌ఎసస్ నాయకురాలు నివేదితలు హాజరైయ్యారు.

**ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలి : మంత్రి తలసాని**

ఓట్ల కోసం ప్రజల వద్దకు వచ్చే కాంగ్రెస్,బిజెపి పార్టీలు ఏమి చేశారో చెప్పి నిలదీయాలని రాష్ట్ర మంత్రి,సనత్ నగర్ బిఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద అమీర్‌పేట్, బాపూనగర్ ప్రాంతాలకు చెందిన 50 మంది యువకులు, కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో విశాల్ జాదవ్, మనోజ్ రథోడ్, రాజేందర్ జాదవ్, ప్రనీత్ సింగ్,కిషన్, పార్వతీ, లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

## సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మారేడ్‌పల్లి హిందూ స్మశాన వాటిక కమిటీ

కంటోన్మెంట్, నవంబర్ 11 ప్రభాతవార్త: దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మారేడ్‌పల్లిలోని హిందూ స్మశాన వాటికలో ఆదివారం సాయంత్రం మాతృ,పితృ దేవత లకు పూజలు నిర్వహించేందుకు ప్రజల సౌకర్యార్థం హిందూ స్మశాన వాటికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని,హిందూ స్మశాన వాటిక వెల్ఫేర్ అసోసియేషన్ కేర్‌టేకర్ సదానంద్, అధ్యక్షులు వెంకటస్వామి తెలిపారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి యేట దీపావళి సందర్భంగా మారేడ్‌పల్లి హిందూ స్మశాన వాటికను రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వెంకటేశ్, జాయింట్ సె క్రటరీ డి.లక్ష్మణ్, సభ్యులు పి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రతి కుటుంబానికి పది లక్షల అప్పు అయ్యింది

**జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ**




**కేసీఆర్ అబద్ధాల చిట్టా చూపుతున్న నేషనల్ ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ నాయకులు**

సైఫాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త: అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న మోసకారి కేసీఆర్‌ను ఓడించి, తెలంగాణను రక్షించుకుందామని జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నేషనల్ ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్, తెలంగాణ స్టేట్ బీసీ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో కేసీఆర్ మోసాల చిట్టా ఒక కేసీఆర్, వంద అబద్ధాల పేరుతో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల ద్రోహి కేసీఆర్ అని, అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించి, కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. ఏనాడూ సచివాలయానికి రాని ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ అధికార యంత్రాంగం పూర్తి అలసత్తంతో ప్రజలకు దూరమైందని ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి పదిలక్షల అప్పు మిగిలిందని, కళేశ్వరం పేరుతో లక్ష కోట్లు గంగపాలు చేశారని, భూస్వాములకు రైతుబంధు ఇచ్చి వేలకోట్ల రూపాయలు వృథా చేశాడని మండిపడ్డారు. కేంద్ర నిధులతో పక్క రాష్ట్రంలో సంవత్సరానికి లక్ష చొప్పున 9 సంవత్సరాలలో 9 లక్షల ఇల్లు కట్టించి ఇస్తే మన రాష్ట్రంలో మాత్రం కేవలం 50 వేల మందికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇచ్చారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను సొంతపార్టీ వారికే కేటాయించారని, 12 శాతం రిజర్వేషన్ అంటూ ముస్లింలను నిలువునా ముంచారని మండిపడ్డారు. బడ్జెట్ కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవటంతో విద్యారంగా పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని, గల్లీకొక మద్యం షాపు పెట్టి ప్రజలను మద్యానికి బానిసలుగా తయారు చేశారని ధ్వజమెత్తారు. ఈ అసెంబ్లీ ఎన్నికలలో బీసీ సంఘాలన్నీ కలసి కట్టుగా ప్రచారం చేసి కేసీఆర్ మోసాలను ప్రజలకు తెలియ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, సి.హెచ్ మురళీధర్‌రావు, గౌడ్ కిరణ్, లక్ష్మీ నరసయ్య, ప్రవీణ్‌కుమార్, పి.వి.సత్యనారాయణ, వేణు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బయటకు వెళ్లిన వృద్ధుడు అదృశ్యం



తార్నాక, నవంబర్ 11 ప్రభాతవార్త: గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్న ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ.కాశి కథనం ప్రకారంలో హబ్సిగూడ కాకతీయనగర్‌కు చెందిన కె.పెంటయ్య(75) కిడ్నీవ్యాదితో బాదపడుతున్నాడు. ఇదిలా ఉండగా ఇంటి నుంచి వెవెళ్లిన పెంటయ్య ఇంటికి తిరిగి రాలేదు. అతని కోసం అన్ని విధాలుగా అతని కుమారుడు నాగరాజు వెతికారు అయినా ఫలితంలేకపోవడంతో ఒ.యూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే బిసి బిల్లు పెట్టాలి

**బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ**



**సమావేశంలో అభివాదం చేస్తున్న ఎర్రసత్యనారాయణ, కోశిక శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు**

హైదరాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త: వచ్చే శీతాకాల సమావేశాల్లో ..బిసి బిల్లుపెట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్స్ల కల్పించాలని, అలాగే మహిళా రిజర్వేషన్‌బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ కేవలం కులగణన కాకుండా అన్నిరంగాల్లో సమాన రిజర్వేషన్లకై కామారెడ్డి బిసిడిక్లరేషన్ ఎక్స్‌టెన్షన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించాలన్నారు. అలాగే బిజెపి దొరల సామ్రాజ్యంలో బిసిలకు అవకాశం లేకుండా తుల ఉమను తప్పించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.75ఏళ్లుగా ప్రజాస్వామ్యంలో కూడా రాజకీయ విముక్తిపొందని ప్రాంతాలైన సిరిసిల్లా, వేములవాడ,లో ఒకఅణగారిన వర్గాలకు చెందిన , తుల ఉమను అవమానించడం సంజసం కాదన్నారు. ప్రధానివమోదీ దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కురమసంఘం రాష్ట్రఉపాధ్యక్షులు కోశిక శ్రీనివాస్, వేముల రామకృష్ణ, నందగోపాల్, తదితర కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ర్యాలీ ఆటంకం యత్నం కేసులో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**కేసు వివరాలు వెల్లడిస్తున్న డిసిపి సాయి చైతన్య**

చార్మినార్, నవంబరు 11 ప్రభాతవార్త : చార్మినార్ బిజెపి అభ్యర్థి ఎన్నికల నామినేషన్ ర్యాలీకి ఆటంకం కలిగించేలా రహదారిలో ఇనుప మేకు లు కొట్టిన ముగ్గురు వ్యక్తులను హుస్సేనీఆలం పోలీ సులు అరెస్ట్ చేశారు.ఈ కేసుకు సంబం ధించిన వివరాలను దక్షిణ మండలం డిసిపి పి. సాయి చైతన్య విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఘాన్సీబజార్‌కు చెందిన చార్మినార్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మెఘారాణి అగర్వాల్ నామినేషన్ వేయటానికి ఈ నెల 9వ తేదీన ర్యాలీగా బయలు దేరారు.పెట్లాబుర్జు సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ వెనుక ఉన్న రహదాని మీదుగా ర్యాలీ వెళుతున్నది.కాగా హుస్సేనీఆలం రత్నాభాయి గల్లీకి చెందిన శశాంక్ అలియాస్ సుమన్ (30) తుల్జా భవానీ వైన్ షాపు సూపర్ వైజర్.మెఘారాణి అగర్వాల్‌కు చార్మినార్ బిజెపి టిక్కెట్ వచ్చినందుకు శశాంక్‌కు ఇష్టం లేదు. దీంతో శశాంక్ ర్యాలీ వెళుతున్న సమయంలో మేకులు పెట్టాలని నిర్ణయించుకున్నాడు. శశాంక్‌తో పాటు ఘాన్సీబజార్‌కు చెందిన డి.నర్సింహ్మా (22),పి,ప్రకాష్ (19)లు కలిసి ర్యాలీ వెళుతున్న రహదారిలో మేకులు కొట్టారు. వాహానాలకు అవి దిగి ఆటంకం కలిగేలా వారు వ్యవహరించారు.మెఘారాణి ఫిర్యాదు మేరకు హుస్సేనీఆలం పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటన స్థలంలో సిసి కెమెరాల ను పరిశీలించగా వాస్తమేనని తేలింది.విలేకర్ల సమావేశంలో అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్,హుస్సేనీఆలం సిఐ ఎస్.సురేందర్, డిఐ కె.స్వామీ,ఎస్ఐ

## డాక్టర్ షహ్నాజ్ సేవలు అభినందనీయం



**డాక్టర్ షహ్నాజ్‌ను సత్కరిస్తున్న ప్రముఖులు**

ధర్నాచౌక్, నవంబర్ 11, ప్రభాతవార్త: పేద కుటుంబం లో పుట్టి, చిన్నతనం నుండే సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ షహ్నజ్ సేవలు అభినందనీయమని హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటి ఛైర్మన్ కొలేటి దామోదర్ గుప్తా, నాంపల్లి క్రిమినల్ కోర్టు మేజిస్ట్రేట్ అల్తాఫ్ హుస్సేన్‌లు కొనియాడారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ నందు భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సంఘసేవకురాలైన డాక్టర్ షహ్నాజ్‌కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ యాక్టివిస్ట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, భారత్ వరల్డ్ రికార్డ్, వరల్డ్ రికార్డులను పొందిన డాక్టర్ షహ్నాజ్‌ను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ, వరల్డ్ రికార్డ్ కోఆర్డినేటర్ కే.వి.రమణారావు, లక్ష్మీ సౌజన్య పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టోకు మద్దతు తెలిపిన పార్టీకే సంపూర్ణ మద్దతు

**తెలంగాణ మేరు సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ**



**మెనిఫెస్టోను విడుదల చేస్తున్న మేరు జేపీసీ నాయకులు**

హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త : తెలంగాణలో మేరుకులస్తులు సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా తెలంగాణ మేరు జేపీసీ మెనిఫెస్టోకు మద్దతు తెలిపే పార్టీకి మేర కులస్తుల సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలంగాణ మేర జాయింట్ యాక్షన్ కమిటీ (జేపీసీ) తెలిపింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేపీసీ చైర్మన్ మునిగాల రాము, జంటనగరాల చైర్మన్ విష్ణు, వ్యవస్థాపకులు వెంకటరాజం తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చేతి వృత్తిదారులైన మేరకులస్తులను బిసిడి నుంచి సవరించి బిసిఏ గ్రూప్‌లో చేర్చాలన్నారు. దళితబంధు వలే మేరు బంధు ప్రకటించిన అర్హులైన మేరుకులస్తులకు పదిలక్షలు ఆర్థికసాయం అందించాలన్నారు. తెలంగాణ పట్టణ కేంద్రాలల్లో స్మాల్ ఇండస్ట్రీ కొరకు స్థలం, నిర్మాణం కొరకు బడ్జెట్ కేటాయించి కనీసం పదివేల కుట్టుమిషన్‌లతో కూడిన కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అధికారప్రతినిధి కొత్త నర్సింహ్మాస్వామి, యుగేందర్, కోఛైర్మన్ ప్రకాశ్, కీర్తి జయంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో మరోసారి విజయం సాధించి గులాబీ జెండా ఎగురవేస్తాం

**శేరిలింగంపల్లి బిఆర్‌ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ**





**చందానగర్ డివిజన్ ప్రచారంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ తదితరులు, మజీద్‌బండలో నిర్వహించిన ప్రచారంలో ఆరెకపూడి గాంధీకి హారతిపట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు**

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 11 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరోసారి విజయం సాధించి నియోజకవర్గం గడ్డపై గులాభి జెండాను ఏగురవేస్తామని బిఆర్‌ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థి ఆరెకపూడి గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మజీద్‌బండ గ్రామంలో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి శనివారం ప్రచారం నిర్వహించారు. అనంతరం చందానగర్ డివిజన్ పరిధిలోని శివాజీనగర్, వెంకటాద్రి నగర్, ఇంధిరానగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించగా, స్థానిక మహిళలు మంగళహారతులతో గాంధీకి స్వాగతం కలికారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి శాఖమంత్రి కెటిఆర్‌ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గం అభివృద్ధి కోసం 9వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేయడం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కానుకగా అందించేందుకు నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలను నేడు రాష్ట్రంలోని ప్రతి ఇళ్లు అందుకుంటుందని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి బిఆర్‌ఎస్ పార్టీనే గెలిపించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం మౌలిక వసతులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు, ఆసరా పెన్షన్ల పెంపు, తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, రైతుబంధు పెంపు, దళిత బంధు కొనసాగింపు వంటి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. నేడు శేరిలింగంపల్లిలో ప్రతి ఇంటికి ఉచిత మంచినీటిని అందిస్తున్న ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. హైటెక్ నియోజకవర్గంగా పేరుగాంచిన శేరిలింగంపల్లిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు భారీ నిధులతో ఫ్లైఓవర్లను నిర్మించామని అన్నారు. ఎస్‌ఆర్‌డిపి ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోనే అత్యధిక నిధులను శేరిలింగంపల్లి నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఎస్‌ఆర్‌డిపిలో భాగంగా చేపట్టిన 10 పనుల్లో 9 పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కొనసాగిన అభివృద్ధిని చూసి ప్రజలు రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రఘుపతిరెడ్డి, లక్ష్మినారాయణ గౌడ్, మోహన్‌గౌడ్, రఘునాథ్‌రెడ్డి, రాఘవరావు, యాదగిరిగౌడ్, జనార్ధన్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## జూ పార్కుకు ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్ అందజేసిన హెచ్‌వైఎం



చార్మినార్, నవంబరు 11 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జులాజికల్ పార్కుకు 2023-24 సంవత్సరానికి ఐఎస్ఓ 9001 సర్టిఫకెట్‌ను హెచ్‌వైఎం సంస్థ అందజేసింది.జూపార్కులోని జంతు సంరక్షణకు ఎంతో కృషి చేసినందుకు హెచ్‌వైఎం సంస్థ ప్రతినిధులు 2023-24 సంవత్సరానికి జూపార్కును ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్‌కు ఎంపిక చేశారు.శనివారం జూపార్కులో జరిగిన కార్యక్రమంలో హెచ్‌వైఎం మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య జూపార్కు క్యూరేటర్ డాక్టర్ సునీల్ హీరామత్‌కు సర్టిఫికేట్‌ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యూరేటర్ .నాగమణి,అసిస్టెంట్ క్యూరేటర్లు సతీష్‌బాబు, బి.లక్ష్మణ్,పిఆర్ఓ మహ్మద్ హనీష్‌లు పాల్గొన్నారు.

**జూపార్కు టిక్కెట్లు ఆన్‌లైన్,గుగుల్ పే,ఫోన్‌పేలలో..**

సందర్శకులకు మరింత సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో జూపార్కు అధికారులు జూపార్కు ప్రవేశ టిక్కెట్‌తో పాటు ఇతర టిక్కెట్లను ఆన్‌లైన్ చేశారు. ఇక నుంచి జూపార్కు ప్రవేశ టిక్కెట్‌తో పాటు సఫారీ,బ్యాటరీ వాహ నాలు, రైలు ఇతర టిక్కెట్లను సందర్శకులు ఆన్‌లైన్,వెబ్‌సైట్, గుగుల్ పే.ఫోన్‌పే,మొబైల్ యాప్‌లలో డబ్బులు చెల్లించి టిక్కెట్లు పొందవచ్చునని జూపార్కు క్యూరేటర్ తెలిపారు.



**సత్యదర్శనం గ్రంథావిష్కరణ కావిస్తున్న రమణాచారి, పి.మోహన్, గౌరీశంకర్, చిక్కారామదాసు తదితర అతిథులు**

## ప్రతి ఇంటిలో ఓటర్ స్లిప్‌లు అందజేయాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**

హైదరాబాద్, నవంబర్ 11,ప్రభాతవార్త: ప్రతి ఒక్క పోలింగ్ బూత్‌స్థాయి అధికారి తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఓటరన్లను కలిసి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను అంద జేయాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ జిల్లా పరిధి లోని నాంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన బిఎల్‌వోలకు మెహిదీపట్నంలోని ఎంపిగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.

## బాణాసంచా షాపుకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తి

నార్సింగి, నవంబర్ 11 ప్రభాతవార్త : గుర్తు తెలియని వ్యక్తి అర్ధరాత్రి సమయంలో బాణాసంచా షాపుకు నిప్పు పెట్టి వెళ్లడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. సుమారు రెండు గంటల పాటు అగ్నిమాపక శాఖ సిబ్బంది కష్టపడి మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధి లో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బండ్లగూడ జాగిర్ కార్పోరేషన్ పరిధిలోని సన్‌సిటీ మేయిన్ రోడ్డు వద్ద దీపావళిని పురస్కరించుకొని ఓ వ్యక్తి బాణాసంచా షాపును ఏర్పాటు చేశాడు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి బాణాసంచా షాపులోకి నిప్పు పెట్టిన కర్రను విసిరేసి రోడ్డు దాటి వెళ్లాడు. ఈ సంఘటన అంతా పక్కనే ఉన్న షాపులోని సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. సదరు వ్యక్తి వెళ్లిన 15.నిమిషాలలోనే షాపులోని పటాకులన్నీ భారీ శబ్ధం చేస్తూ పేలిపోయాయి. ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. అర్ధరాత్రి కావడంతో అంతా గాఢ నిద్రలో ఉన్నారు. మంటలు పక్కనే ఉన్న మెడికల్ షాపు, టెంట్ హౌస్ షాపులకు విస్తరించి అవి కూడా పూర్తిగా కాలి బుగ్గిపాలయ్యాయి. రోడ్డుపై వెళ్తున వాహన దారులు సుమారు 30.ఫీట్ల ఎత్తు వరకు మంటలు ఎగిసి పడడం చూసి భయభ్రాంతులకు గురయ్యారు. 100.కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. షాపులోకి వెళ్లి చూసిన యజమానులు తమ బాణాసంచా, మందులు, టెంట్ హౌస్ సామాగ్రి అన్నీ కాలిపోయాయని, సుమారుగా రూ.కోట్ల వరకు ఆస్థి నష్టం సంభవిం చిందని, ఇప్పుడు మేమంతా రోడ్డున పడ్డామని కన్నీరుమున్నీర య్యారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మమ్ములను ఆదుకోవాలని రోధిస్తున్నారు. లోన్లు తెచ్చి, అప్పులు తెచ్చి షాపులు నడుపుకుంటుం టే ఇలా ఓ దుండగుడి మూలంగా రోడ్డుపాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.

# పతి కోసం..సతి ప్రచారం..

**-సాదరంగా స్వాగతించిన కాలనీ ప్రజలు**
**-పూల వర్షం కురిపించి డాక్టర్ సబితకు ఆహ్వానం పలికిన మహిళలు**



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత

**వికారాబాద్,నవంబర్ 11, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని ఆయన సతీమణి డాక్టర్ సబితా ప్రతినిత్యం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి, రిక్షా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె రాకను పురస్కరించుకుని కాలనీలోని మహిళా ఓటర్లు పూల వర్షం కురిపించి, మంగళహారతులతో సాదరంగా ఆహ్వానం పలికారు. ప్రతి ఇంటికి వెళ్ళి బొట్టు పెట్టి మరీ తన భర్తను గెలిపించాలని మహిళా ఓటర్లను కోరారు. ఓటర్లు సైతం సబిత ను ఆడపడుచులా భావిస్తూ పూలు చల్లి నుదిటన తిలకం దిద్ది ఆనంద్‌ను గెలిపించేందుకు మద్దతు ఇస్తూ బీఆర్ఎస్ కు జేజేలు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ సబితా మాట్లాడుతూ, తల్లి కడుపులో శిశువు పూనినప్పటి నుంచి వృద్ధుల వరకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏదోఒక సంక్షేమ పథకం చేరిందని ఆమె తెలిపారు. లబ్ది పొందిన ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ కు ఓటు వేసి కృతజ్ఞత తెలుపుకోవాలని సూచించారు. డాక్టర్ మెతుకు ఆనంద్ ఎమ్మెల్యేగా, వైద్యుడిగా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేశారని ఆమె గుర్తు చేశారు. గతంలో అత్యవసర వైద్య సేవలు కావాలంటే హైదరాబాద్ నగరానికి వెళ్ళాల్సి వచ్చేదని, ఎమ్మెల్యే ఆనంద్ కృషి వల్లే ప్రభుత్వ మెడికల్ కళాశాల వికారాబాద్ వచ్చిందని అన్నారు. అత్యవసర సేవలు సైతం నియోజకవర్గ ప్రజలతో పాటు, జిల్లా ప్రజలకు సైతం అందుతాయని తెలిపారు. ఆనంద్ ఎక్కడో పుట్టిన వారు కాదని, స్థానికుడన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించుకుని, స్థానిక నాయకుడైన మెతుకు ఆనంద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకళ, కౌన్సిలర్ లంక పుష్పలతారెడ్డి, నాయకులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రుల సమావేశం



**యాచారం నవంబరు11,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలల తల్లిదండ్రుల సమావేశం శనివారం శంషాబాద్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కలిసి విద్యార్థి యొక్క ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ....విద్యార్థుల పట్ల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. అనంతరం రాబోయే రెండు సంవత్సరాల కోసమై పేరెంట్స్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ప్రెసిడెంట్ యస్.సుధాకర్,వైస్ ప్రెసిడెంట్ ఎస్.కొండల్ రెడ్డి,జనరల్ సెక్రటరి సిహెచ్ రజిత,సభ్యులు వెంకటయ్య,భానుచందర్, వై.కుమార్,జి.యాదగిరి,ఎం.జయలక్ష్మి,కె.అనితలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ఎం.జైపాల్,(అసిస్టెంట్ మేనేజర్) పి.విజయ్,బి.రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం

**కడ్తాల్,నవంబరు 11 ప్రభాతవార్త :** కడ్తాల్ పట్టణానికి చెందిన కొప్పు లింగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందినాడు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి స్థానిక నేతలతో కలిసి లింగయ్యను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు బాచిరెడ్డి, నరేందర్‌రెడ్డి, మాదారం గణేష్‌గౌడ్, రైతు కో ఆర్డినేటర్ నరసింహ, మాజీ సర్పంచ్ చెన్నయ్య, బిఆర్ఎస్ నరసింహ, మాజీ సర్పంచ్ చెన్నయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు క్యామ వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్, గురిగిల్ల రామచంద్రయ్య, సిద్ధిగారి వెంకటేష్, మూడరవి, గూడెపు మహేష్, ముత్తి శ్రీరాములు, శ్రీశైలం, కంబాలపల్లి అంజి, రాయింటి సురేష్, పోతగల్ల మహేష్, కంబాలపల్లి శ్రీకాంత్, సందీప్, కాలేశ్రీను, రాయికంటి బాబులు, సిద్ధిగారి సురేష్, వేణు, మహేష్, రాఘవేందర్, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



మహిళలకు కుట్ట మిషన్లు అందజేస్తున్న చెన్నకేశవ్‌రెడ్డి

**కడ్తాల్,నవంబరు 11 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ వారి ఆధ్వర్యంలో మహిళలకు చేయూతనందించాలనే లక్ష్యంతో కుట్టు మిషన్లను అందజేస్తున్నట్లు ఎల్‌సిఐ కో ఆర్డినేటర్ జి.చెన్న కిషన్‌రెడ్డి అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్ బాలాజీనగర్ రాఘవేందర్ రష్మితారెడ్డిల కుమారుడు సాయినిక్షిత్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా మహిళలకు కుట్టుమిషన్లను అందజేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్ జి.సుధాచెన్న కిషన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, చేగూరి వెంకటేష్, రాజు, మహేష్, డా. రమేష్, పిఆర్‌ఓ పాషా పాల్గొన్నారు.

## ప్రజల కోసం పని చేసే ఆనంద్‌ను మరోసారి ఆశీర్వదించండి

**-బీఆర్ఎస్ నాయకులు నర్సిములు**



మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**కోట్‌పల్లి,నవంబరు 011, ప్రభాతవార్త :** వికారాబాద్ నియోజక వర్గంలో ఉండి ఎల్లప్పుడు ప్రజల కోసమే ఆహర్నిశలు పనిచేసే బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు యం,నర్సిములు అన్నారు. శనివారం కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల భాగంగా ఇంటింటికి వెళ్ళి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని ఓటర్లును కోరారు. వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు, ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యస్,అశోక్ ,యువ నాయకులు మహేష్ బి,రాము లు, బాలు, సందేష్, పి,రాములు, జి,స్వర్ధంరాజు, బి,మధు, పుల్‌మద్ది నర్సిములు, మల్లేష్, యన్,ప్రేమ్‌కుమార్, పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ పరామర్శ

**బంట్వారం,నవంబరు 11,(ప్రభాతవార్త) :** బంట్వారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం కూతురు శ్రావణి మృతిచెందడంతో, శనివారం మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ వారి కుటుంబాన్ని సందర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల కేంద్రానికి చెందిన శ్రావణిని గత రెండేళ్ల క్రితం పెద్దేముల్ మండలంలోని జొనగామలోని తన బందువుల ఇంటికి పెళ్ళి చేసి ఇచ్చారు. అయితే కొన్ని రోజులుగా ఆమె అనారోగ్యంతో బాద పడుతుండగా నగరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమే చికిత్స పొందుతు శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్నా మాజీ మంత్రి జొనగామాలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గోని వారిని పరామర్శించారు. ఈయన వెంట మండల నాయకులు ఉన్నారు.



పార్టీ అధ్యక్షుడు వెంకటేశంను పరామర్శిస్తున్నా మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

## ఎంపి రంజీత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు



తొరుమామిడిలో ఎంపి రంజీత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

**బంట్వారం,నవంబరు 11,(ప్రభాతవార్త) :** మండల పరిధిలోని తోరుమామిడి గ్రామంలో శనివారం సుమారు 50 మంది యువకులు, చేవేల్ల ఎంపీ రంజీత్‌రెడ్డి ఆద్వర్యలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతూ...ప్రతి యువకుడు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరెందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఎన్నోయేండ్లుగా దగాపడ్డ తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఇందుకు సీఎం కేసీఆర్ కృషి, అంకుటిత దీక్ష ఎంగానో ఉందన్నారు. అలాంటి నాయకున్ని మరోమారు ముఖ్యమంత్రిని చేయాల్సి న అవసరం నేడు మనపైన ఎంతైన ఉందని తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరినవారిలో వార్డు మెంబర్ మాదవరెడ్డి, యువకులు దినాకర్, కమలాకర్, పండు, షాకీర్, సంజీవయ్య, శ్రీను, ప్రవీణ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జిల్లా నాయకులు బల్వంత్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మబ్బు రాజు, యువజన విభాగం అద్యక్షుడు బలవంత్ అలీయస్ రాజు, సుదాకర్‌గౌడ్, అమృత్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**వికారాబాద్,నవంబర్ 11, ప్రభాతవార్త:** జిల్లాలో జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా తుది ఓటరు జాబితాను కలెక్టర్ శనివారం విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా 9 లక్షల 60 వేల 376 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 4,77,528 మంది పురుషులు, 4,82,808 మంది మహిళలు, 40 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పరిగి నియోజక వర్గంలో 2,59,422 మంది ఓటర్లు ఉండగా, అందులో 1,31,163 మంది పురుషులు, 1,28,250 మంది మహిళలు, 9 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,28,253 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 1,13,919 మంది పురుషులు, 1,14,321 మంది మహిళలు, 13 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. తాండూర్ నియోజకవర్గంలో 2,36,076 మంది ఓటర్లలో 1,15,143 మంది పురుషులు, 1,20,927 మంది మహిళలు, 6 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారన్నారు. కొడంగల్ నియోజకవర్గం లో 2,36,625 ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,17,303 మంది పురుషులు, 1,19,310 మంది మహిళా ఓటర్లు ఉండగా, 12 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు ప్రాముఖ్యతను తెలుసుకొని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## గిరిజన విద్యార్థి సంఘం పేరుతో మోసాలకు పాల్పడితే సహించేది లేదు

**-గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులు

**కుల్కచర్ల నవంబర్ 11,ప్రభాతవార్త :** గిరిజన విద్యార్థి సంఘం పేరుతో గిరిజనులను మోసం చేస్తే సహించేది లేదని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అద్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి గిరిజన విద్యార్థి సంఘం గిరిజనుల,ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిందని ఏనాడు ప్రభుత్వానికి వత్తాసు పలుకకుండా విద్యార్థుల తరుపున పోరాడుతూనే ఉందని ఆయన తెలిపారు.తండాలను గ్రామ పంచాయతీలుగా 10శాతం రిజర్వేజన్లు సాదించడంలో కూడా గిరిజన విద్యార్థి పంఘం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింతర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హమీలు పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. గిరిజనులకు మూడెకరాల వ్యవసాయ భూమి,ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూమ్‌లు కేజిటు పిజి ఉచిత విద్య,పీజు రీఎంబర్స్‌మెంట్,మెస్ చార్జిలు పెంచటం,గిరిజన యూనివర్శిటి వంటి పథకాలు పేపర్లలోనే మూలుగుతున్నాయని అన్నారు.చిన్న వేదికగా ప్రారంభమయిన గిరిజన విద్యార్థి సంఘం ఒక ప్రశ్నించే గొంతుకగా మారిందని ఏరాజకీయ పార్టీకి వత్తాసు పలుకకుండా కేవలం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై అహర్నిషలు కృషి చేస్తుందని తెలిపారు.ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో గిరిజన విద్యార్థి సంఘం ముసుగులో కొంతమంది ఇందల్ రాథోడ్,వెంకట్ బంజారా వంటి జాతి ద్రోహులు రాజకీయ నాయకులకు అమ్ముడుపోయి ఒక పార్టీకి ప్రచారం నిర్వహిస్తున్నారని తండాలలో, గిరిజన నాయకుల దగ్గర గిరిజనులకు ఓటు వెయ్యోద్దు అని ప్రచారం చేస్తున్నారని తెలిపారు.వారికి గిరిజన విద్యార్థి సంఘానికి ఎలాంటి సంభందం లేదని వారి మాటలు నమ్మి గిరిజనులు మోస పోరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గణేష్ నాయక్,అంబర్‌సింగ్ నాయక్,రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు అధికారమిస్తే రాష్ట్రం అంధకారమే : ఎమ్మెల్యే ఆనంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్



ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

**మర్పల్లి నవంబర్ 11 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారం ఇస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో జరుగని అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలో జరిగందని వికారాబాద్ ఎమ్మెల్యే డా,మెతుకు ఆనంద్ అన్నారు. మర్పల్లి మండలంలో శనివారం తుమ్మలపల్లి,దార్గులపల్లి, నర్సాపూర్, బిల్‌కల్, మల్లికార్జునగిరి, నర్సాపూర్, చిన్నతాం డా,పెద్దతాండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు గ్రామాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. అభిమానులు,కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే,ఆనంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో గ్రామాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు దక్కిందన్నారు రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రభూత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.అధికార దాహం తో కళ్లీ,బొళ్లీ మాటలు చెపే కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేశారో రాష్ట్రాభివృద్ధి మరో 20 సంవత్స రాలు వెనక్కి పోతుందని అన్నారు.మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రాం అభివృద్ధితో పాటు ప్రజలకు మరిన్నీ సంక్షేమ పథ కాలు అందుతాయని అన్నారు.బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తనను ఆశ్వీదించాలని ఎల్లవేళలా గ్రామాభివృద్ధి, ప్రజా, ప్రజాసంక్షేమానికి కృక్షిచేస్తానని అనారు. ఈసమావేశంలో జడ్పిటీసి మధుకర్, ఎంపీటీసి,బట్టు లలితరమేష్, మోహన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్‌గుప్త, మదు ,రాచన్న, పలువురు నాయకులు ,సర్పంచ్‌లు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గోన్నారు.

## నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి : జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి



టెలికాన్ఫరెన్సులో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 11, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రిటర్నింగ్ అధికారులకు వచ్చిన నామినేషన్ పత్రాలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి అన్నారు. శనివారం నామినేషన్ల స్వీకరణ అనంతరం చేపట్టాల్సి న చర్యల పట్ల సంబంధిత ఎన్నికల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు నియోజకవర్గాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. రిటర్నింగ్ అధికారులకు వచ్చిన నామినేషన్లను క్షుణ్ణంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా గుండెకాయ లాంటిదని, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలని అన్నారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులను బిఎల్ఓ ల ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ సక్రమంగా జరిగేందుకు బిఎల్ఓ లతో ముందుగా సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సాయంత్రం వరకు నియోజకవర్గాల వారిగా పోస్టల్ బ్యాలెట్ కొసం ఫారం 12–డి స్వీకరించాలని సూచించారు. సి-విజిల్, ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని మున్సిపల్, గ్రామపంచాయతీల పరిధిలో ముద్రించిన హోర్డింగులు, పోస్టర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పారిశుధ్యంతో పాటు విద్యుత్తు త్రాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎవరు కూడా సెలవులలో వెళ్లకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరం మేరకు సిబ్బందితో సమావేశాలు నిర్వహించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

**-ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు సదానందగౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయు సంఘం నాయకులు.

**కొడంగల్,నవంబర్11,ప్రభాతవార్త :** శ్రీ విద్యా టెక్నో పాఠశాల కొడంగల్‌లో ఎస్టీయు వికారాబాద్ జిల్లా శాఖ వార్షికకౌన్సిల్ సమావేశంను జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రదానకార్యదర్శి శ్రీనివాస్‌రావు సంఘం కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ డీఏ, పీఆర్సీ, సరెండర్ లీవు, ఎన్‌క్యాష్ మెంట్, వైద్య బిల్లులు, జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ, రుణాలు క్లెయిమ్స్ వంటి వివిధ రకాల బిల్లులు చాలా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు చెల్లింపులు చెయాలన్నారు. భాషా పండితుల అప్‌గ్రేడ్‌షన్‌కు సంబంధించి సూపర్ న్యూమరి పోస్టులను సృష్టించి న్యాయం చేసి సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తామని, ప్రతి నెల ఒకటవ తేదిన జీతాలు చెల్లిస్తామని పార్టీలు తమ ఎన్నికల మ్యానిపెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. 2023-25 సంవత్సరాని జిల్లా అధ్యక్షులుగా వేణుగోపాల్, ప్రదానకార్యదర్శిగా ఎండి షఫీ, ఆర్థిక కార్యదర్శిగా రాజేష్, రాష్ట్ర కౌన్సిలర్‌గా బసిరెడ్డి, పవన్‌కుమార్, శ్రీనివాస్ రావులను నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి గోవర్ధ న్‌రెడ్డి, పరిశీలకులు పరమేష్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గోన్నారు.

## కవిసమ్మేళనంలో మల్లాపూర్‌వాసుకి అరుదైన గౌరవం



అవార్డు అందుకుంటున్న నరసింహా

**కొత్తూర్, నవంబర్ 11, ప్రభాతవార్త :** కవి సమ్మేళనంలో కార్యక్రమంలో కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కవి నరసింహకు అరుదైన గౌరవం దక్కింది. శనివారం రవీంద్ర భారతిలో తెలుగు భాషా సంస్కృతి వారి ఆధ్వర్యంలో జరిగిన కవిసమ్మేళనంలో శ్రీసంస్కృతి శాఖ అధ్యక్షులు రమణాచారి, తెలుగు భాషా శాఖ అధ్యక్షులు గౌరీ శంకర్ సంస్థ అధ్యక్షులు చిక్కా రామదాసు చేతుల మీదుగా కవి నరసింహాను ఘనంగా సన్మానించి షీల్డ్‌ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కవి సమ్మేళనంలో నాకు ఆరుదైన గౌరవం దక్కినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. తను రాసిన ఎన్నో నవలలు ఎంతోమందికి స్ఫూర్తినిచ్చాయన్నారు.

## ఇల్లూరు క్రాంతి కుమార్‌కు గురుస్పందన అవార్డు



అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు

**కొడంగల్,నవంబర్11,ప్రభాతవార్త :** పాతకొడంగల్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఇల్లూరు క్రాంతికుమార్ గురుస్పందన అవార్డు. ప్రతిపేద, మధ్యతరగతి విద్యార్థికి సైతం విలువలతో కూడిన నాణ్యమైన ఉచిత విద్యాను అందించినందుకు టీఎల్‌ఎం విరివిగా పాఠశాలలో ఉపయోగించినందుకు గురుస్పందన పురస్కారం 2023 అవార్డు ఇస్తున్నట్లు స్పందన ఇంటర్‌నేష్నల్ ఫౌండేషన్ డైరెక్టర్ సాముల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గోన్నారు.

## ఘనంగా దీపావళి సాంస్కృతిక కార్యక్రమాలు



విద్యాకిరణ్ స్కూల్‌లో దీపావళి వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని విద్యాకిరణ్ హైస్కూల్‌లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తి, ఆధ్యాత్మికత, పండుగ ప్రాధాన్యతను తెలియజేస్తూ నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప ండుగల విశిష్టతను తెలియజేస్తూ స్కూల్‌లో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బాణాసంచా కాల్చి దీపావళి వేడుకలను ఉత్సాహంగా జరిపారు. స్కూల్ డైరక్టర్ విపి.పుష్పలత, కరస్పాండెంట్ పి.రమేష్, ప్రిన్సిపల్ ఎన్.సత్యనారాయణ, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దీపావళిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

**-జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** దీపావళి పర్వదినాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఈ పండుగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు. ఆదివారం దిపావళి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గౌతమ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని అలాగే దీపావళి రోజున లక్ష్మీ,సరస్వతి పూజలు చేసి ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహలతో ఉంటారన్నారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు తమ ,తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు.

## మండలంలో 35వేల మంది ఓటర్లు

**పురుషులు 17718, మహిళలు 17,761**

**పురుషుల కంటే మహిళలే అధికం**

**కంది, నవంబరు 11, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తారీఖున కొనసాగనున్న శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని మండలంలోని 22 గ్రామ పంచాయితీలలో 48 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. 22 గ్రామ పంచాయితీలలో 17వేల 718 మంది పురుషులు, 17,761 మంది మహిళలు ఓటర్లుగా నమోదు అయి ఉన్నారన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల రోజు విధిగా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని, మండలంలో వంద శాతం ఓటింగ్ అయ్యేలా ఓటర్లు ఎవరికి వారు తమ వంతు సహకరించాలని తహసీల్దార్ సూచించారు.

## లేగదూడపై చిరుతపులి దాడి

**భయాందోళనలో మండల ప్రజలు**



చరుతపులి దాడిలో హతమైన లేగదూడ

**పాపన్నపేట, నవంబరు 11, ప్రభాతవార్త:** శనివారం తెల్లవారు జామున చిరుతపులి లేగదూడపై దాడి చేసి చంపేసిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో చోట చేసుకుంది. టేక్మాల్ సెక్షనన అధికారి శ్రీనివాస్ నాయక్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మున్యా నాయక్ తన పశువులను గ్రామ శివారులో గల పశువుల కొట్టంలో కట్టేశాడు. తెల్లవారు జామున పశువుల అరుపులకు మేల్కొన్న మున్యా నాయక్ పశువుల వద్దకు చేరుకుని పరిశీలించగా లేగ దూడ కనిపించలేదు. పశువుల కొట్టం వద్ద చిరుతపులి అడుగులు గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా టేక్మాల్ సెక్షన్ అధికారి శ్రీనివాస్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అటవీ ప్రాంతంలోని పాదముద్రలను పరిశీలించగా చిరుతపులి వచ్చి లేగదూడను చింపినట్లు గుర్తించారు. ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతంలోకి వెల్లవద్దని, పశువుల కాపురులు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాస్ సూచించారు.

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**జిల్లాల కలెక్టర్లు రాజర్షిషా, శరత్**

**మెదక్ అర్బన్, నవంబర్11 ప్రభాతవార్త:**

చెడుపై సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని, దీపావళి పండుగను జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, చేపట్టే ప్రతి కార్యక్రమంలో విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తూ ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

**సంగారెడ్డి జిల్లా ప్రజలకు..**

**సంగారెడ్డి టౌన్, నవంబరు 11, ప్రభాతవార్త:** జిల్లా ప్రజలు దీపావళి పండగను భక్తి శ్రద్ధలతో ఘనంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పండగ మన సంస్కృతిని మనకు గుర్తు చేస్తుందని గుర్తు చేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతికంగా దీపావళి పండగను జరుపుకోవడం మన సాంప్రదాయం అన్నారు. చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే పండగ దీపావళి పండగ అన్నారు. సమృద్ధికి సాంకేతికమైన లక్ష్మీదేవిని ఆరాధించడం దీపావళి పండగ విశిష్టంగా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు పటాకులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ శరత్ సూచించారు.

## లక్ష్మీ ఇంజనీరింగ్ షాప్‌లో అగ్ని ప్రమాదం



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

**మెదక్ అర్బన్, నవంబర్11 ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని లక్ష్మీ ఇంజనీరింగ్ షాప్‌లో ప్రమాదశాత్తు పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. షాప్ యజమాని కామునిప్రసాద్ మాట్లాడుతూ పై అంతస్తులో వెల్డింగ్ పనులు జరుగుతుండటంతో ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలు పడి మంటలు వ్యాపించాయని తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

## శివ్వంపేటలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**శివ్వంపేట, నవంబర్11 ప్రభాతవార్త:**

శివ్వంపేట మండలంలో అధికార పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. నర్సాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ముఖ్య అనుచరులు, యువనేత శివ్వంపేట మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్‌గుప్త కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీ అయోమయంలో పడినట్లు సమాచారం. శనివారం హైదరాబాద్ నగరంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే సమక్షంలో యువనేత స్రవంతి నవీన్‌గుప్త తన అనుచరులు వంద మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఇదే సమయంలో స్రవంతి నవీన్‌గుప్తను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాధరంగా ఆహ్వానిస్తూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నవీన్‌గుప్త లాంటి సీనియర్ నేతల అవసరం కాంగ్రెస్ పార్టీకి ఉందని రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, సుహాసినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి సోమన్నగారి రవీందర్‌రెడ్డి, ముఖ్య నాయకులు కొడకంచి రవీందర్‌గౌడ్, వారాల గణేష్, ముద్దగల్ల నర్సింలు, ముత్యాలు, వజ్జ నాగేష్, జంగం నాగేష్, సుక్క కృష్ణ, కొడకంచి గణేష్‌గౌడ్, కొడకంచి రమేష్‌గౌడ్, ఇసుగారి శ్రీనివాస్, ఇసుగారి అరుణ్, రాజిపేట చిన్న రాములు, సరిగారి నారాయణ, సంగని భరత్, గౌడిగూడెం సింహం, సోను, పెద్దకోళ్ల లింగం, వంజరి గౌరీశంకర్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌కు మద్దతు పలకాలి

**కొండాపూర్, నవంబరు 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయం అందించేందుకు ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు పలకాలని బిఆర్ఎస్ నేత గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని మల్కాపూర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తొగర్‌పల్లి ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌కు మద్దతు పలికాలని వినతి చేశారు. .

**రాజకీయ నాయకులు అపరిష్కృతమైన సమస్యలను పరిష్కరించాలి**

రాజకీయ నాయకులు తమ ప్రచారాల్లో ఈ అపరిష్కృతమైన అవసరాన్ని తప్పక పరిష్కరించాలని న్యువు చేంజ్ నాయకులు అంజు అరోరా,దివ్య రాజేశ్వరి వుపద్రస్తా కోరారు.నవంబర్ 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్ని కలకు సిద్ధమవుతున్న తరుణంలో న్యువు చేంజ్ నాయకులు అంజు అరో రా దివ్య రాజేశ్వరి వుపద్రస్తా ప్రారంభించిన ఆన్‌లైన్ పిటిషన్లపై చర్చ మొదలైంది. అనేక మంది సామాజిక కార్యకర్తల మాదిరిగానే వారు కూ డా అధికారంలో ఉన్న పార్టీతో సంబంధం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు తగిన పారిశుద్ధ్య సౌకర్యాల అవశ్యకత వంటి కొన్ని కీలక సమస్యలు పరిష్కరించబడలేదని నమ్ముతున్నారు.



తునికిబొల్లారంలో ఉచిత వైద్య శిబిరం దృశ్యం

## ప్రజా సేవయే రోటరీ క్లబ్ లక్ష్యం

**రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాబుగౌడ్**

**ములుగు, నవంబర్ 11 (ప్రభాతవార్త):** ప్రజా సేవయే లక్ష్యంగా రోటరీ క్లబ్ పనిచేస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాబుగౌడ్ అన్నారు. శనివారం ములుగు మండలం తునికిబొల్లారం గ్రామంలో మెడినోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మేడ్చల్ వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాబుగౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 80 మందికి కంటి పరీక్షలు, 15 మందికి దంత పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మందికి కంటి ఆపరేషన్ అవసరమున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాబుగౌడ్ మాట్లాడుతూ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమున్న వారికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కంటి అద్దాలను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ నర్సింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు వాటర్ అండ్ శానిటేషన్ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, జగదీశ్వర్, బాపురెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు అంజిరెడ్డి, నరేష్‌గౌడ్, లింగారెడ్డి, వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జమీల్, మల్లేష్‌యాదవ్, వెంకట్‌రెడ్డితో పాటు వైద్యులు పాల్గొన్నారు.



దేశిని చిన్నమల్లయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

## గౌరవెల్లికి దేశిని చిన్న మల్లయ్య పేరు పెట్టాలి

**బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్**

**హుస్నాబాద్‌టౌన్,నవంబరు11,ప్రభాతవార్త :**గౌరవెల్లి ప్రాజెక్టుకు మాజీ శాసనసభ్యులు దేశిని చిన్న మల్లయ్య పేరు పెట్టాలని బిసి సంక్షేమ సంఘం నియో జకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు.శనివారం నాడు హుస్నా బాద్ పట్టణ కేంద్రంలో ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులతో కలసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో దేశిని చిన్నమల్లయ్య కుటుంబ సభ్యులు లక్ష్మణ్,విప్లవకుమార్, ఎల్లవ్వ,కొమురయ్య,వెంకటేశం, వెంకటేశం,సాంబయ్య, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభకు తరలిన నాయకులు

**వెల్దుర్తి, నవంబర్11 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మాసాయిపేట మండలం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో బస్సు లో తరలి వెల్లారు. శనివారం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాదిగల విశ్వరూప మహాసభకు తరలి వెళ్లారు. మాదిగ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు లలిత మాదిగ, ఎమ్మార్పీఎస్ మాసాయిపేట మండల నాయకులు రమేష్, స్వామి, వినోద్, భాస్కర్, స్వామి, బాలేష్, దశరథ, బాబు, భిక్షపతి తదితరులు తరలివెళ్లారు.



నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

## నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ కార్యదర్శి నియామకం

**బెజ్జంకి, నవంబర్ 11, ప్రభాతవార్త :** నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ కార్యదర్శిగా మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి చెన్నారెడ్డిని నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యానారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం నియామకం పత్రాన్ని అందించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండ గుర్తింపుఉ లభిస్తుందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. నూతన కార్యదర్శి మిట్టపల్లి చెన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయడంతో గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రత్నాకర్‌రెడ్డి, దామోదర్,పోచయ్య, ప్రవీణ్, రవి, మధుసూదన్‌రెడ్డి, శరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



ధన్వంతరి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**తొగుట, నవంబర్ 11, ప్రభాతవార్త :** మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో కులదైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను తొగుట మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు పయ్యావుల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపు మేరకు జయంతి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కర్ణాకర్, సురేష్, శంకర్, అనిల్, బాలయ్య, వెంకటేష్, హరీష్, సాయి కిరణ్, సురేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులను విమర్శిస్తే ఖబర్దార్

**విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు**



విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, చైర్మన్లు

**జహీరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై పనిగట్టుకుని లేనిపోని వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, బిఆర్ఎస్ నాయకులను విమర్శించే వారు విమర్శనలు మానుకోవాలని, లేకుంటే ఖబర్దార్ అని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, రాష్ట్ర చైర్మన్లు మహ్మద్ తన్వీర్, వై నరోత్తం, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్‌లు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కులాలు, వర్గాల మధ్య చిచ్చు పెడుతూ, కాంగ్రెస్, బిఎస్‌పి నాయకులు పైశాచక ఆనందం పొందుతున్నారని, మంత్రి తన్నీరు హరీష్‌రావుపై, ఇతర నాయకులపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ పార్టీని సక్కదిద్దుకునే ఆలోచన లేని నాయకులు బిఆర్ఎస్‌పై విమర్శలు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. వికారాబాద్ ప్రజలు తిరస్కరిస్తే డాక్టర్ చంద్రశేఖర్ జహీరాబాద్‌కు వచ్చి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారని, అక్కడ చెల్లని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుతుందని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక నాయకులు దొరకడం లేదన్నారు. బిఎస్‌పి అభ్యర్థి జంగం గోపి మంత్రి హరీష్‌రావుపై పనిగట్టుకుని పదే పదే విమర్శలు చేస్తున్నారని, గోపి విమర్శలు మానుకోకుంటే గ్రామాల్లోని రాకుండా బిఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటారని హెచ్చరించారు. ఎన్నికలు వస్తేనే వచ్చే జంగం గోపి ఇక్కడి ప్రాంత విషయాల గురించి ఎం తెలుసని వారు ప్రశ్నించారు. జహీరాబాద్ నియోజకవర్గాన్ని మంత్రి హరీష్‌రావు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారథ్యంలోని బిఆర్ఎస్ పార్టీ గత దశాబ్ద కాలంగా రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తోందని వారు గుర్తు చేశారు. ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షులు తన పనితాను చేసుకోకుండా మంత్రి హరీష్‌రావుఐ లేనిపోని విమర్శలు చేయడం తగదని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, అభివృద్ధికి కాంక్షించే బార్ఎస్‌కు మద్దతు పలకాలని వారు సూచించారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు షేఖ్ ఫరీద్, బిఆర్ఎస్ నాయకులు నారాయణ యాదవ్, బండి మోహన్, జాంగిర్, రాములు నేత, కుతబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు



మాదిగల విశ్వరూప మహాసభకు తరలి వెళ్తున్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్11 ప్రభాతవార్త:**

రిజర్వేషన్ల ఫలాలు న్యాయబద్ధంగా అందకపోవడం వల్ల విద్య, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో తీరని నష్ట పరిగిందని, దశాబ్దాల తరబడి అన్యాయం జరిగిందని రుజువైనా, కమీషన్లు ఆధారాలతో నివేదికలు సమర్పించిన న్యాయం కోసం మూడు దశాబ్ధాలుగా పోరాడుతున్న పాలకులకు జాతి పట్ల నిజాయితీ చిత్తశుద్ధి లేకఃపోవడం వల్ల సమస్య పరిష్కారం కాలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలరాజు, పట్టణ కన్వీనర్ కుమార్, రాజు కిరణ్, సంజీవులు, స్వామి, యాదగిరి, రమేష్, రవి, ఆశం, శంకర్‌లు అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని పరేగ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభకు ఎమ్మార్పీఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జాతులకు మేలు చేసే వర్గీకరణ సమస్య పరిష్కారం చేయనంత కాలం మన జాతికి అంధకారమే మిగులుతుందని అన్నారు. కాబట్టి ఎవరి కోసమో మన శక్తిని, సర్వస్వాన్ని ధారపోయాల్సిన అవసరం లేదని, ఎవరు గెలిపించినా ఎవరు ఓడిన మనకు ఒరిగేది ఏమి లేదని, ఎస్సీ వర్గీకరణ ద్వారానే మన జాతులకు భవిష్యత్తు ఉంటుందన్నారు. మాదిగ ఉప కులాల ఆవేదనకు కేంద్ర పాలకులకు బలంగా చాటేందుకు ఎస్సీ వర్గీకరణకు న్యాయమైన పరిష్కారాన్ని కోరుతూ పరేడ్ గ్రౌండ్ వేదికగా లక్షలాది మందితో మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని, పరిష్కారం చేయాల్సిన స్థానంలో ఉన్న దేశ అగ్ర నాయకుడైన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా వస్తున్నారని, ప్రధాని ముందు మాదిగల విశ్వరూపం చూపించేందుకు ఇండ్లకు తాళాలు వేసి జాతి యావత్తు కదలాలని, ఈ సభను కనీ విని ఎరగని రీతిలో విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

## జహీరాబాద్ ప్రాంత నిధులను దోచుకుపోతున్న మంత్రి హరీష్‌రావు

**బిఎస్‌పి అభ్యర్థి జంగం గోపి**

**జహీరాబాద్,నవంబరు 11, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంతంలోని ఆయా కంపెనీల నుంచి వచ్చే సిఎస్ఆర్ నిధులతో పాటు ప్రభుత్వ నిధులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తన నియోజకవర్గమైన సిద్దిపేటకు తీసుకుపోతూ జహీరాబాద్‌కు తీరని అన్యాయం చేస్తున్నారని బిఎస్‌పి జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జంగం గోపి తీవ్రంగా విమర్శించారు. పట్టణంలోని బిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జంగం గోపి మాట్లాడుతూ జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఎమ్మెల్యేను డమ్మీ చేస్తూ ఇక్కడి నుంచి నిధులను తరలించుకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడి పరిశ్రమల్లో సిద్దిపేట ప్రాంతం



విలేఖరులతో మాట్లాడుతున్న బిఎస్‌పి అభ్యర్థి జంగం గోపి

వారిని ఉద్యోగాల్లో నియమించుకునేలా మంత్రి పరిశ్రమలపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి సిద్దిపేటకు అక్రమంగా నీటిని తరలించి జలదోపిడికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. తనకు కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి టికెట్ రాకుండా మంత్రి హరీష్‌రావు కుట్రపన్నాడన్నా రు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడేందుకు ఒక ఐటిఐని ఎందుకు మంజూరు చేయలేదని మంత్రిని ప్రశ్నించారు. సిద్దిపేట నియోజకవర్గానికి మెడికల్, ఇంజనీరింగ్, పోస్టు గ్రాడ్యుయేట్ కళాశాలలను తెచ్చుకున్న మంత్రి హరీష్‌రావు జహీరాబాద్‌కు వాటని మంజూరు చేయకపోవడం వివక్ష కాదా అని ప్రశ్నించారు. జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి గత 5 సంవత్సరాలలో కోట్లాడి రూపాయలను ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు పేర్కొన్నారు. తనకు ఓ మారు శాసన సభ మెట్లు ఎక్కేలా చేస్తే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపుతానని జంగం గోపి పేర్కొన్నారు.

## పిల్లలలో సృజనాత్మకత వెలికి తీయడానికే ఇంగ్లీష్ ఫెయిర్



ఇంగ్లీష్ ఫెయిర్ నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, నవంబర్ 11, ప్రభాతవార్త :**

విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే ఇంగ్లీష్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలు ఎంతగానో మేలు చేస్తాయని సిద్దిపేట మండల విద్యాధికారి యాదవరెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని వికాస్ హైసూ క్రల్‌లో శనివారం నిర్వహించిన ఇంగ్లీష్ ఫెయిర్ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఇంగ్లీష్ ఫెయిర్ నిర్వహించడంతో విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారి భవిష్యత్తు ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్ ఫెయిర్‌లో కార్యక్రమంలో చక్కటి ప్రతిభను కనబర్చారని తెలిపారు. ఇలాంటి కార ్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో కృపాసాయి, మధుమోహన్, విజయ్‌కుమార్, రోహిత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

**సిద్దిపేట రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టెక్నో స్కూల్‌లో శనివారం ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నెహ్రూ, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీ బాయి వివిధ వేషధారులుగా అకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సత్యం మాట్లాడుతూ దేశానికి మొదటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి యేటా బాలల దినోత్సవం సందర్భంగా సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో బిఆర్ఎస్ శూన్యం

**ఎమ్మెల్యే రఘునందన్ రావు**

**దుబ్బాక, నవంబర్ 11, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ పాలనలో ఆనారోగ్యంతో బాదపడేవారికి గ్రామంలో వైద్య మంత్రాలు దొరకావు కానీ లీంకర్ మద్యం మంత్రం దొరుకుతుంది అని ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపించారు. దుబ్బాక పట్టణ పరిధిలోని పెద్దగుండావెల్లి గ్రామంలో సమావేశంలో భాగంగా శనివారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ పార్టీ పెద్దగుండావెల్లికి ఏలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. పెద్దగుండావెళ్లిలో ఏలాంటి మార్పు రాలేదు, దళితులకు దళిత బంధు రాలేదు, బిసిలకు బిసి బంధు రాలేదు అని, పెదలకు డబుల్‌బెడ్‌రూమ్ కూడ ఇవ్వలేదు అన్నారు. బిసి బంధు కోసం అనేక మంది అప్లికేషన్ పెట్టుకుంటె కేవలం ఇద్దరికో ముగ్గురికో మాత్రమే ఇచ్చారు అని అన్నారు. కమ్మరి, ముదిరాజ్, వండ్లోలు కుమ్మరి, రజాక సంఘం, నాయిబ్రాహ్మణలు అందరు కూడ మాకు బిసి బంధు ఇస్తాం అప్లికేషన్ పేటుకొమ్మన్నారు వారం రోజు తిరిగి అడిగిన కాగితాలు అన్ని తేస్తే దద్దం పేటి ధరకాస్తు పేడితే వాళ్ళు ఇచ్చిన బిసి బంధు ఇద్దరికో, ముగ్గురికో ఇచ్చిరు. ఇక్కడ ఉన్నోళ్ళు మనుషులు కాదుటా, ఆ ముగ్గురు ఓట్లు వెస్తేనే రేపు కారు గెలువలే ఇక్కడ ఉన్న బిసిలు వాళ్ళ పార్టీ వాళ్ళు కాదటా, బిసి బంధుకు అర్హత లేదటా, అందుకే ఓట్లు వేసేటప్పుడు బాగ ఆలోచించాడి అని కోరారు. మనలాని వారం రోజులు ఆఫిసులా చుట్టు తిపించుకోని, కాగితాలు తిసుకొని మనలని గోస పెట్టి మనకు లక్ష ఇచ్చుదు దేవుడుదేరుగు ఉల్టా ఐదువెలు కర్చు పెట్టించిన వాళ్ళకు ప్రతికారం తిసుకోవాళ్ళ వద్ద ఒక్కసారి అక్కచెల్లలు ఆలోచించండి అని అన్నారు. దళితులకు దళిత బంధు లేదు, బిసి బంధు లేదు కట్టిక డబుల్‌బెడ్‌రూమ్‌లు ఐదుఏళ్ళకోలే పంచుడు చేతకాలే కరుగుర్తుతోల్లకి ఇవాల వచ్చి ఓట్లు అడుగుతురు ఏందుకు కారు గుర్తుకు ఓట్లు వెయాలి. ఐదుఏళ్ళకోలే డబుల్‌బెడ్‌రూమ్‌లకు తలుపులు లేవు, కిటికిలు లేవు పెదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇవ్వలేదు అరకిలో మీటరు రోడ్డు కూడ వెసుడు చేతకాలేదు బిఆర్ఎస్ పార్టీ వాళ్ళకు అని అన్నారు. పెద్దగుండావెళ్ళలో ఉన్న ప్రజాప్రతినిధలకు నేనే వాళ్ళను పిలిపించి రోడ్డుల గురించి సహకరించండి అని నాలుగుసార్లు గ్రామ పెద్దలను అడిన కూడ బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు సహకరించలేదు ఏందుకంటే ఈ గ్రామంలో రోడ్డు వేస్తే బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావుకి ఎక్కడ పేరు వస్తుందో అనే భయ్యంతో సహకరించా లేదు అన్నారు. సిద్దిపేటకైతే రోడ్డు కావలే, కోమ్మటి చెరువుకైతే డబ్బులు కావలే కానీ దుబ్బాకకు డబ్బులు ఇవ్వమంటే రూపాయి ఇయ్యరు అని అన్నారు. కుల సంఘల పేరిట ప్రోసీడింగ్‌లు ఇచ్చారు, భవనాలు కట్టిస్తమాని ప్రోసిడింగ్ ఇచ్చి 3ఏళ్ళు ఐన ఒక్క కుల సంఘాన్ని కూడ భవనం కట్టించలేదు అని ఆరోపించారు. పెద్దగుండావెళ్ళి చైతన్యవంతమైన గ్రామమాని



సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్ రావు

చదువుకున్న యువతి యువకులు అధిక సంఖ్యాంలో ఉంటారు అని, నేటి తరానికి సరైన ఉదోగ్యలు రావలంటే బిజెపి వైపు ఉండాలన్నారు. నూటికి ఇరవైఐదు శాతం మంది దళితులు ఉన్నారు. మన పెద్దగుండావెళ్ళి దళిత కుటుంబాల సంఖ్య ఎక్కువ ఉంటుంది ఒక్క దళిత కుటుంబానికి కూడ దళిత బంధు రాలేదు దళితులకు నాయ్యం జరుగలేదన్నారు.దళితులకి ఒక్క మంత్రి పదవి కూడ ఇవ్వలేదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ రవి, అంబాటి బాలేష్, గౌడ్, ఎస్ఎన్ చారి, కనకయ్య, రాజు, నాగయ్య, శ్రీశైలం, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.